

# మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

-సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు

-ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

2వ పేజీలో...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు.

# హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

అందరూ ముందుకు రావాలని ప్రధాని కీర్ స్టార్మర్ పిలుపు



2వ పేజీలో...

## టెక్కీని హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

విజయనగరం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను నరికిచంపిన సంఘటన విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెమలాం గ్రామానికి చెందిన కొనాం ప్రసాద్(30) అనే యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ నెమలాం గ్రామంలోనే ఉంటున్నాడు. ప్రసాద్‌ను గురు తెలియని వ్యక్తులు చంపి గ్రామ శివారులో పడేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రసాద్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: ఎపిలో రాజకీయ పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు.

-ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం

-పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

4వ పేజీలో...

-సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

-అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం

-గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు

-ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



3వ పేజీలో...

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే మా లక్ష్యం

## ఐటీలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

-ఐటీ రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు

-32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నాయని, వీటిని ఇప్పటికే అంది పుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. 2వ పేజీలో...

# బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ



2వ పేజీలో...

### కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు
### గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్దం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

2వ పేజీలో...



నో వెహికిల్జోన్‌గా ప్రకటన..కఠిన నిబంధనలు అమలు

రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



3వ పేజీలో...

# రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి



**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జీ20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.



**మొదటిపేజీ తరువాయి...**

చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు. గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బ్జడెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

## అంతర్జాతీయ సదస్సుకు జిల్లా కలెక్టర్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: ఢిల్లీలో జరిగిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల అంతర్జాతీయ సదస్సుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. జిల్లా కలెక్టర్ గా మూడు జిల్లాల్లో పనిచేసిన పాలనాపరమైన అనుభవాలను దేశ విదేశీ ప్రతినిధులతో పంచుకున్నారు. మంగళవారం ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ సైన్సెస్ భారత ప్రభుత్వ ఆధీనం లోని పరిపాలనా సంస్కరణల విభాగం సంయుక్తంగా నిర్వహించిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల సదస్సుకు కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక ఆహ్వానితుని గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదస్సులో పాల్గొన్న దేశ విదేశ ప్రతినిదుల తో తదుపరి తరం పరిపాలనపై ,గత నాలుగు సంవత్సరాలలో మూడు జిల్లాల్లో కలెక్టర్ గా పాలనా పరంగా గుడ్ గవర్నెన్స్ లో తన అనుభవాలను పంచుకున్నారు . ఆలాగే ఇతర దేశాలలోని పరిపాలన సంస్కరణల గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో దేశ విధేశల పరిపాలన సంబందిత ప్రతినిదులు హాజరయ్యారు

## రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

### మణిపూర్ ఘటనలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది. అయితే 12వ శాసనసభ 7వ సెషన్ జరగదని గవర్నర్ ప్రకటించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సోమవారం ఉదయం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. కానీ కొన్ని గంటల ముందు ఆదివారం రాత్రి సిఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. కొత్త సిఎం ఎవరో బిజెపికి తెలియదు. అందుకే ఈ సమావేశాన్ని రద్దు చేస్తూ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు' అని రమేష్ అన్నారు.

## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి...**

ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని



**మొదటిపేజీ తరువాయి...**

లండన్, ఫిబ్రవరి11: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎ÷-లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

## మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

**మొదటిపేజీ తరువాయి...**



ప్రయాగరాజ్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపత్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పూర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. 'రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.

## స్కూల్ డేస్‌లో నేనూ అల్లరి పిల్లనే

### ఎగ్జామ్స్ భయం వీడి ముందుకు సాగాలి

### పరీక్షాపై చర్చా కార్యక్రమంలో నటి దీపికా పదుకొణె



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: స్కూల్లో చదువుకునేటప్పుడు తానూ అల్లరి పిల్లనే అని అంటున్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా నిర్వహించే 'పరీక్షా పే చర్చ 'ను ఈసారి కాస్త వినూత్నంగా నిర్వహించారు. ఇందులోభాగంగా నటి దీపిక పాల్గొని.. మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు సలహాలిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను తాజాగా ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు.'చిన్నప్పుడు స్కూల్లో నేనూ సోఫాలు, టేబుల్స్, కుర్చీలు ఎక్కి అల్లరి చేసేదాన్ని. చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు నాకు లెక్కలంటే చాలా భయం. ఇప్పటికీ అందులో నేను వీక్‌గానే ఉంటా. అయితే, ఆ భయాన్ని అధిగమించాలి. ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకంలో వివరించినట్లుగా.. సమస్యను లోలోపల అణచిపెట్టుకోకుండా.. బయటకు చెప్పాలి. మీ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, టీచర్లతో పంచుకోవాలి. జర్నల్ లేదా డైరీ రాయడం అలవాటు చేసుకోవాలి. మిమ్మల్ని మీరు వ్యక్తపర్చుకోవడం కోసం అది గొప్ప మార్గం' అని దీపిక వివరించారు. తాను కూడా ఒక దశలో కుంగుబాటు సమస్యను ఎదుర్కొన్నట్లు నటి ఈసందర్భంగా తెలిపారు. దీపిక ఎపిసోడ్‌కు సంబంధించి తాజాగా ట్రైలర్ మాత్రమే పంచుకున్నారు. పూర్తి వీడియోను ఫిబ్రవరి 12న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీకి దీపిక కృతజ్ఞతలు తెలియజేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. కాగా.. 'పరీక్షా పే చర్చ'లో భాగంగా సోమవారం ఢిల్లీలోని సుందరవనంలో ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలే జీవితంలో సర్వస్వంగా చూడకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇతరులతో పోల్చడం మానుకోవాలని, బయటివారికి చూపించడానికి మోడల్స్‌గా వారిని ఉపయోగించుకోకూడదని సూచించారు. ఇక ఈ ఏడాది 'పరీక్షా పే చర్చ'లో దీపికా పదుకొణెతో పాటు బాక్సర్ మేరీ కోమ్, ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్, యూట్యూబర్-టెక్నికల్ గురు రాధికాగుప్తా వంటి వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను, పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. అందుకు సంబంధించిన పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారు.

క్రిమినల్ రాజకియాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళు గా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ... ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోదీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.



మొదటిపేజీ తరువాయి...

నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ÷ుాఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ÷ూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతున్నాయి. మరీ ముఖ్యంగా.. తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో.. రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్?గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కోళ్లు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజమానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.




## -గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# శవ ప్రమాణ స్వీకారం

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రాక్టికల్స్ కి ముందు వారికి విజ్ఞానాన్ని పంచే శవాన్ని ఎల్లప్పుడు గౌరవాన్ని, విఘ్నతను కలిగి ఉంటామని క్రుతగ్నులమయి ఉంటామని వైద్య విద్యార్థులు ప్రొఫెసర్లు లా ముందు ప్రతిజ్ఞ చేసారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ దేవుణ్ణి పూజిస్తారేమో తెలువదు కానీ.. వైద్యున్ని మాత్రం దేవునితో సమానంగా పూజిస్తారూ.. వైద్య వృత్తి పెద్ద బాధ్యతతో కూడుకున్నదని అదే ఒక ప్రాణాన్ని తీస్తే యముడని, అదే ఒక ప్రాణం పోస్తే భగవంతుడని అంటారు.. ఇది అందరికీ సాధ్యం కానీ వృత్తిఅని వైద్యశాస్త్రంలో పేదలు ధనికులు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి వైద్యం చేయడమే మన సిద్ధాంతమని ఆయన అన్నారు. మనకు అంది వచ్చిన ఈ వైద్య కళాశాలను సద్వినియంగా వినియోగించుకొని



అంచలంచెలుగా ఎదగాలని ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జయ, అనాటమీ విభాగం డాక్టర్ అర్చన, ఫిజియాలజీ విభాగం డాక్టర్ శాంతా కుమారి, డాక్టర్ శివదయాళ్, డాక్టర్ కిరణ్ కుమార్ , డాక్టర్ సుమంత్ వైద్య సిబ్బంధి,తదితరులు పాల్గొన్నారు

# రక్షణరంగంలో స్వావలంబనతో పాటు..ఎగుమతులు

### ఆత్మనిర్భర భారత్‌తో సవాళ్లను అధిగిమిస్తున్న రక్షణశాఖ

బెంగళూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేందుకు కట్టుబడి ఉంది. ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.

# జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు. '201924 మధ్య ఏపీలో మద్యం విధానం మార్చారు. మద్యాన్ని ప్రైవేటు షాపుల నుంచి ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఐదేళ్ల పాటు మద్యం లావా దేవీలు నగదుతోనే జరిగాయి. మద్యం షాపుల సిబ్బందినీ ఒప్పంద పద్ధతిలోనే నియమించారు. రూ.2,500 కోట్ల దిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీలో పదిరెట్లు పెద్ద స్కామ్ జరిగింది' అని సీఎం రమేశ్ ఆరోపించారు.

భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత

ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో

అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తి భిన్నమైన సిద్ధాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.

నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పౌల్ట్రీల పరిధిలో సెక్షన్ 144 అమలులోకి వచ్చింది. వెంటనే అధికారులతో కలెక్టర్ నాగరాణి సమావేశమయ్యారు. వేల్పూరులోని పౌల్ట్రీలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో మాంసం దుకాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మరో రెండు రోజుల్లో శాంపిల్స్ ఫలితాలు రానున్నాయి. బర్డ్‌ఫ్లూపై ఎలాంటి ఆందోళన చెందవద్దు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు తెలిపారు. వలస పక్షుల కారణంగా బర్డ్‌ఎ÷-లో సోకి ఉండవచ్చని పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ సాధారణంగా ఎక్కడో ఒక చోట వస్తూనే ఉంటుందని వివరించారు. కేంద్రం ఆదేశాల మేరకు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామన్నారు. నష్టపోయిన పౌల్ట్రీ రైతులకు పరిహారం అందిస్తామని దామోదర్‌నాయుడు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రేవంత్‌రెడ్డి తో మందకృష్ణ భేటీ

## ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం.



అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదు

## వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్నా అని పిలిస్తే ఆదుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అన్నా అని కేకలు పెట్టినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తిరుపతిలో లక్ష్మి అనే మహిళకు తీరని అన్యాయం జరిగింది. జనసేన నేత కిరణ్ రాయల్‌ను నమ్మి డబ్బులు ఇస్తే చివరికి ఆమెనే అరెస్టు చేయించారు. అన్యాయానికి గురయ్యాయని లక్ష్మి గోడు వెల్లబోసుకున్నా పట్టించుకోవడం లేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు.ఏపీలో మహిళలు భయంభయంగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అన్యాయాలపై కూటమి నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? ఆడపిల్లకు అన్యాయం చేస్తే అదే చివరి రోజు అని చంద్రబాబు చిలుక పలుకులు పలికారు. తొక్కి పట్టి నార తీస్తాం అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తున్నారు? వైఎస్ జగన్ హయాంలో ఆడపిల్లల జోలికి రావాలంటే భయపడేవారు. ఈరోజు నేరస్తులు కాలర్ ఎగరేసుకుని తిరుగుతున్నారు. లక్ష్మిని జైపూర్ పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని మూడు రోజుల ముందే కిరణ్‌రాయల్ ఎలా చెప్పాడు? అసలు ఆ పోలీసులను పిలిపించింది ఎవరు? బాధితులనే అరెస్టు చేయడం ఒక్క ఏపీలోనే జరుగుతోంది. ప్రశ్నించే గొంతులను నులిమేయటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అణచి వేయాలని చూస్తే



అంతకుఅంతగా ఎదుగుతారని గుర్తుంచుకోండి.పవన్ కళ్యాణ్ సిద్ధాంతం ప్రకారం..కిరణ్ రాయల్‌ను తొక్కిపట్టి నార ఎందుకు తీయలేదు? అదేమంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారు. ప్రజలకు పోలీసులు ఏమాత్రం రక్షణ కల్పించలేక పోతున్నారు. ఆడపిల్లల కన్నీటి చుక్కలకు కూటమి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. సినిమా ఫంక్షన్‌లలో కొందరు అనవసర వాగుడు వాగుతున్నారు. వారి వలన సినిమా చచ్చిపోతుంది. సినిమా బతకాలి,దాని ద్వారా వందల కుటుంబాలు బతుకుతున్నాయి.నేను చాలా ఈవెంట్లకు హోస్ట్ చేశాను. కానీ ఎప్పుడూ 23 అనే మాట మాట్లాడలేదు'అని శ్యామల గుర్తుచేశారు.

# తిరుమల లడ్డూపై పదేపదే అబద్ధాల ప్రచారం

**కల్తీ నెయ్యి వాడినట్లు ఎక్కడా రుజువు కాలేదు**

**కల్తీ జరిగిందని సిటి నిర్ధారించినట్లుగా తప్పుడు వార్తలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ భూమన కరుణాకర్ రెడ్డి**

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో సిట్ జరిపిన అరెస్టులకు సంబంధించి రిమాండ్ రిపోర్టుల్లో ఎక్కడా లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు పేర్కొనలేదని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియా.. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి, ఇకనైనా తప్పుడు ప్రచారం ఆపకపోతే దేవదేవుని ఆగ్రహానికి గురవడం ఖాయమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు, ఆలోచనల్లోనే కల్తీ కొవ్వు ఉందని.. లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ జరిగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ చెప్పలేదు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియాలో మాత్రం నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారణ జరిగిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీ చేసిన తప్పులపై మాత్రమే సిట్ విచారణ జరిపి రిమాండ్ బాధ్యులను రిమాండ్‌కి తరలించింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఎక్కడా నెయ్యి కల్తీపై మాట్లాడలేదు. టెండర్ల అవకతవకలపై మాత్రమే విచారణ జరుగుతోంది. దానికి సంబంధించే నలుగురిని అరెస్టు చేశారు. కానీ, చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ మీద నిందలు మోపడానికి లడ్డూ తయారీ కోసం పంది కొవ్వును ఉపయోగించారని ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను కించపరిచారు. పవన్ కళ్యాణ్ మరింత ముందుకెళ్లి సనాతన ధర్మ పరిరక్షణ కోసం తానే ఆవిర్భవించినట్టు వేషం కట్టి బిల్డప్ ఇచ్చాడు. తిరుపతిలో పవన్ ముందుకు వెళ్లి పవానంద స్వామి వేషంలో సనాతనధర్మం కోసం నడుం బిగించాను అని, తిరుపతిలో లడ్డూను నీచులు అపవిత్రం చేశారు అని మాట్లాడారు. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూడా కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలే పంపారని డిప్యూటీ సీఎం పవనానంద స్వామి తీవ్రమైన నిరాధార ఆరోపణలు చేశారు..నిజానికి అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల తయారీకి కావాల్సిన నెయ్యిని చంద్రబాబు నియమించిన టీటీడీ బోర్డులోనే సభ్యుడిగా ఉన్న ముంబైకి చెందిన సౌరభ్ బోరా అనే వ్యక్తి సరఫరా చేశాడు. పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణల్లో నిజం ఉంటే ముందుగా ఆ సౌరభ్ బోరాను అరెస్ట్ చేయాలన్నారు. చంద్రబాబు తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా క్షుద్ర రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిని కూడా వాడుకున్నాడని భూమన అన్నారు. నెయ్యి నాణ్యతను నిర్ధారించే పటిష్టమైన వ్యవస్థ టీటీడీలో దశాబ్దాలుగా ఉంది. గత మా వైఎస్సార్సీపీ పాలనలో 2019-24 మధ్య నాణ్యత పరీక్షల్లో విఫలమైన 18 ట్యాంకర్లను వెనక్కి పంపడం జరిగింది. అంతకుముందు కూడా ఇదే విధంగా చంద్రబాబు పాలనలో 2014?19 మధ్య 15 ట్యాంకర్లు తిప్పి పంపించడం జరిగింది. నెయ్యి నాణ్యత టెస్టుల్లో ఫెయిలైతే ట్యాంకర్లను వెనక్కి పంపడమే తప్ప వాడటం అనేది జరగదని అన్నారు. శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని ఈవో శ్యామలరావు చెప్పారు. జూన్ 12, 20, 25, జూలై4న వచ్చిన నెయ్యిని పరిశీలించి టెస్టులు పాసయ్యాక వినియోగానికి పంపించామని, గత సెప్టెంబరు 20న టీటీడీ ఈవో శ్యామలారావు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకా జూలై 6, 12న ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నాలుగు ట్యాంకర్ల శాంపిల్స్ పరీక్షించగా,వనస్పతి ఆయిల్ కలిసిన ఆనవాళ్లు తేలడంతో, ఆ ట్యాంకర్లు వెనక్కి పంపామని చెప్పారు. కాబట్టి, లడ్డూల తయారీలో ఎక్కడా కల్తీ నెయ్యి వాడలేదని స్పష్టంగా తేలిపోయిందని భూమన వివరించారు. వేం ఆరోపణలు చేస్తాం.. వైఎస్సార్‌సీపీ తుడుచుకోవాలి'.. అన్నట్లుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వినాశకాలే విపరీతబుద్ధి అనేలా తొందర్లోనే చంద్రబాబుకి వినాశనం తప్పదని హెచ్చరించారు. సర్వం ఎరిగిన స్వామికి ఆగ్రహం కలిగిస్తే వీరి పీఠాలే కదిలిపోతాయని గుర్తుంచుకోవాలి. వైఎస్సార్సీపీ మీద దాడి చేయడానికి, వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేయడానికి తిరుమల స్వామి వారిని వాడుకోవడం అన్నది చాలా దారుణమైన విషయం. నెయ్యిలో కల్తీ జరిగిందని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధం. ఆవులు తినే ఆహారాన్ని బట్టి రిపోర్టుల్లో తేడాలు రావొచ్చని, మా నివేదిక నూటికి నూరుపాళ్లు ప్రామాణికం కాదని ఎన్డీడీబీ కూడా తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అందుకే ఇకనైనా ఎల్లో మీడియా దేవదేవుని విషయంలో అసత్య ప్రచారం మానుకోవాలని భూమన కరుణాకర్‌రెడ్డి హితవు పలికారు.

# స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ అండ

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరకపూడి గాంధీ, కడప మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు

**విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి**

**మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు**

**అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం**

**మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం**

**ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి11: జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమి చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం



అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.




పెద్ద పెద్ద భవంతులు కట్టడానికి రోడ్ల విస్తరణ, పొలాల విస్తరణ అని పురాతన చెట్లను కూడా నాశనం చేసేస్తున్నారు. అలా అంతరించిపోతున్న చెట్లలో నల్ల తుమ్మ చెట్టు కూడా ఒకటి.

ఈ చెట్టుకు ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. కఫము, దగ్గు వంటి సమస్యలను చెక్ పెట్టేందుకు ఈ చెట్టు బెరడును వాడుతుంటారు. ఇప్పటికీ చాలా మంది వృద్ధులు, 80 సంవత్సరాలు కలిగిన వారు ఈ నల్లతుమ్మ చెట్టు యొక్క బెరడును దగ్గు వచ్చినప్పుడు నములుతుంటారు. అంతటి గొప్ప ఔషధ గుణాలు కలిగిన ఈ చెట్టు అంతరించిపోవడం నిజంగా దురదృష్టకరం.అయితే ఈ చెట్టులో మాత్రమే కాదు ఈ చెట్టు కాయలో కూడా ఎన్నో ఔషధ గుణాలు, ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఉన్నాయి. ఈ చెట్టు కాయలు ఎక్కడ కనిపించినా వెంటనే తెచ్చి ఇంట్లో పెట్టుకోండి ఇవి మీకు చాలా ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ నల్లతుమ్మ చెట్టు కాయలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**జీర్ణ సమస్యలు దూరం..:** నల్ల తుమ్మ చెట్టు కాయలతో జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. ఈ కాయలను తీసుకోవడం వల్ల కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, జీర్ణ రుగ్మతలు వంటి సమస్యలు నయం అవుతాయి. అపానవాయువు, అల్సర్ వంటి సమస్యలను కూడా తగ్గించేందుకు ఇది ఉపయోపగపడుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థను

**చర్మ సమస్యల పరిష్కారానికి..:** నల్ల తుమ్మ చెట్టు కాయలను పేస్ట చేసుకొని, చర్మంపై రాస్తే చర్మ సమస్యలు దూరం అవుతాయి. ఈ పేస్ట్ చర్మంపై ఉండే పొక్కులు, దురదలు, దద్దుర్లను నయం చేస్తుంది. ఈ కాయల్లోని యాంటీ సెప్టిక్ లక్షణాలు గాయాలు మానడానికి సహాయపడతాయి. అలాగే ఇన్ఫెక్షన్స్ తగ్గిపోవడానికి ఉపయోగపడతాయి.

**గొంతు సమస్యలు, దగ్గు కోసం..:** ఈ చెట్టు కాయల ద్వారా తీసే కసాయంతో గొంతు సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు. ముందుగా చెప్పినట్లు ఈ కాషాయం కఫం, దగ్గు, జలుబు, గొంతునొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. గొంతులో గరగర కూడా ఈ కషాయంతో నయం అవుతుంది. అలాగే శ్వాస తీసుకోవడానికి ఏర్పడే ఇబ్బందులు దూరమై.. మంచిగా శ్వాస తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**మూత్ర సంబంధిత సమస్యలు పరిష్కారమవుతాయి..:** ఈ కాయలను పటిక కాయలు అని కూడ పిలుస్తుంటారు. ఈ పటిక కాయల వల్ల మూత్ర సంబంధిత సమస్యలు దూరమవుతాయి. రుతుక్రమ సమస్యలు నయం అవడంతో పాటు గాయాలు కూడా మానిపోతాయి. మూత్ర పిండాలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇవి దోహదపడతాయి.



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: మంథని పట్టణానికి చెందిన మంథని ప్రభాకర్ గుండె బైపాస్ సర్జరీ సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్వోసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు. రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు ప్రభాకర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# జగనన్న కాలనీలపై మళ్లీ సర్వే

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వైసిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పున: సమీక్షిస్తోంది. అందులో భాగంగా సంక్షేమ పథకాల్లో అనర్హులను ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పింఛన్లలో అనర్హులను తొలగిస్తూ వస్తోంది. ప్రతి నెల అందించే పింఛన్ లబ్ధిదారులు తగ్గుముఖం పడుతూ వస్తున్నారు. ఇప్పుడు వైసిపి హయాంలో ఇంటి పట్టాల్లో బినామీలను బయటకు తీసే పనిలో పడింది. అటువంటి వారి ఇళ్ల పట్టాలను రద్దు చేసేందుకు నిర్ణయించింది. దీంతో లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ముఖ్యంగా అనర్హులు భయపడుతున్నారు.గత వైసిపి (ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు అందించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల పేరిట లబ్ధిదారులకు సెంటున్నర స్థలం అందించారు. అయితే చాలా చోట్ల నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో పట్టాలు అందించినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. అప్పట్లో ఊరికి దూరంగా, స్మశాన వాటికల వద్ద వైసీపీకి చెందిన వారి భూములను కొనుగోలు చేసి ఇళ్లపట్టాలుగా అందించినట్లు విమర్శలు వచ్చాయి. ఇందులో పెద్ద మొత్తంలో వైసీపీ నేతలకు లబ్ధి చేకూరినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థానిక వైసీపీ నేతలు బినామీలుగా మారి పట్టాలు అందుకున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నడిచింది. అయితే ఇటువంటి చోట్ల చాలామంది లబ్ధిదారులు ఇళ్లు కట్టలేదు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలుగా పరిగణించి చాలామంది ముందుకు రాలేదు. దీంతో ఈ కాలనీ లేఅవుట్లు వృధాగా ఉన్నాయి.జగనన్న కాలనీ లేఅవుట్లను( ఇటీవల ప్రభుత్వం పేరు మార్చింది. ఈ నేపథ్యంలో అనర్హులకు సంబంధించి ఇళ్ల పట్టాలను రద్దు చేసింది. దీనిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. అప్పట్లో చాలామంది అనర్హుల సైతం పట్టాలు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. గ్రామీణ ప్రాంతాల కంటే నగరాలు, పట్టణాల చెంతన భూముల ధరలు ఎక్కువగా ఉన్న చోట్ల అనర్హులు పట్టాలు పొందినట్లు ప్రభుత్వం గుర్తించింది. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఫుల్ ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. వాస్తవం అని తేలడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనర్హులను తేల్చే పనిలో పడింది. అందుకే అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అయితే లబ్ధిదారులకు సంబంధించిన సర్వే ప్రారంభం కానుంది. లబ్ధిదారులకు కారు ఉందా? కుటుంబంలో ఎక్కువమంది పట్టాలు పొందారా? అనే కోణంలో అధికారులు వివరాలు సేకరించనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు 22.80 లక్షల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా.. సుమారు 7 లక్షల మంది అనర్హులు ఉన్నట్లు సమాచారం. అధికారుల విచారణ ప్రక్రియ పూర్తయితే కానీ పట్టాల పంపిణీలో అనర్హులకు చోటు దక్కిందా? లేదా? అన్నది తేలే అవకాశం లేదు. మొత్తం మీద వైసిపి హయాంలో కీలకమైన ఇళ్లపట్టాల పథకంపై కూటమి ప్రభుత్వం ఫుల్ ఫోకస్ చేయడం విశేషం.

## శ్రేష్ఠ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మంథని శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థినిలను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం అభినందించారు. పోటీలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీజని తృతీయ బహుమతి, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని హిమాన్సి ప్రథమ బహుమతి సాధించారు. వీరిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ క్రాంతి కుమార్, పేరెంట్స్ కమిటీ మెంబర్ రంజిత్ కుమార్, ఉమా మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు రాజిడి రామ్మోహన్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: పట్టణంలోని ట్రినిటీ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంబీఏ ఫ్యాకల్టీ డా. రాజిడి రామ్మోహన్ రెడ్డికి జె ఎన్ టీ యూ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్ రెడ్డి అంకితభావంతో, అకడమిక్ పరిశోధనలో చేసిన విశేష కృషికి జెజెటీ విశ్వవిద్యాలయం నుండి పీ హెచ్ డీ పట్టా అందుకోవడం విశేషమైన గౌరవమని, స్ఫూర్తిదాయకంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన చేసిన పరిశోధన అంశం భారతీయ కంపెనీలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీస్ ప్రభావం బ్రాండ్ ఇమేజ్, వినియోగదారుల అభిప్రాయంపై అనే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంపై పరిశోధన, నేటి వ్యాపార ప్రపంచానికి ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా ఉందన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలు ఎలా బ్రాండ్ ఇమేజ్‌ను మెరుగుపరిచేలా, వినియోగదారుల అభిప్రాయాలను ప్రభావితం చేసేలా పనిచేస్తాయనే అంశంపై ఆయన చేసిన లోతైన అధ్యయనం, భవిష్యత్తు వ్యాపార వ్యూహాలకు ఉపయోగపడేలా ఉంటుందన్నారు. ఈ పరిశోధన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురించబడటంతో పాటు , వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లలో ప్రజెంటేషన్ రూపంలో వివరించి విశేషమైన గుర్తింపు పొందినందుకు గర్వించదగిన విషయం అని అన్నారు. ఈ సందర్భంగా డా. రాజిడి రామ్మోహన్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తు పరిశోధనలు మరింత శోభాయమానంగా ఉండాలని, విద్యారంగానికి, పరిశోధనా రంగానికి ఆయన మరిన్ని విశేష సాధ నాలు అందించాలని ఆకాంక్షిస్తున్నామని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ ఆరిఫ్, ఏవో సురేష్ ఆయా విభాగాధిపతులు ప్రభాకర్, స్వాతి, డాక్టర్ నటరాజన్, చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడితో మొదలుకొని మతిమరుపు దాకా..

# మొబైల్ ఫోన్ తో వచ్చే కొన్ని అనారోగ్యాలు

### కళ్ల సమస్యలకు దారితీస్తున్న ఫోన్ వాడకం
### జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తోందంటున్న నిపుణులు
### గుండె పనితీరుపైనా ప్రభావం పడుతుందట



తెల్లవారి నిద్రలేచింది మొదలు రాత్రి నిద్ర పోయే వరకూ చేతిలో మొబైల్ ఉండాల్సిందే.. నిమిషానికి ఓసారి దానివైపు చూడాల్సిందే. ఆహారం తీసుకుంటున్నా, ఆఫీసు నుంచి వచ్చి అలా సేదదీరుతున్నా.. చివరకు బాత్రూమ్ లోనూ చేతిలో ఫోన్ ఉండాల్సిందే అనే వాళు కోకొల్లలు. అయితే, ఈ అతి వాడకం వల్ల స్మార్ట్ కావడం సంగతేమో కానీ మతిమరుపు సహా పలు అనారోగ్యాల బారిన పడడం మాత్రం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొబైల్ ఫోన్ అతిగా వాడడం వల్ల బ్రెయిన్ ట్యూమర్ ముప్పు పెరుగుతుందని ప్రచారం జరుగుతోందని అయితే, దీనికి ఇప్పటి వరకు బలమైన ఆధారాలు ఏవీ లభించలేదని వివరించారు. మొబైల్ వాడకం నేరుగా క్యాన్సర్ కు దారితీయదని ఎన్విరాన్ మెంట్ ఇంటర్నేషనల్ జర్నల్ లో ప్రచురించిన ఓ పరిశోధనా పత్రం వెల్లడించింది.

**స్మార్ట్ ఫోన్ వల్ల ఎదుర్కొనే అనారోగ్య సమస్యలలో కొన్ని..**

**1. కళ్లపై ఒత్తిడి:** అదేపనిగా ఫోన్ ను ఎక్కువ సేపు చూస్తుంటే కళ్లపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని 'డిజిటల్ ఐ స్ట్రెయిన్' లేదా 'కంప్యూటర్ విజన్ సిండ్రోమ్' గా వ్యవహరిస్తున్నారు. ఫోన్ లో నుంచి వెలువడే బ్లూలైట్ వల్ల కళ్లు ఒత్తిడి గురవుతాయి. ఇది కళ్లు మసకబారడానికి దారితీస్తుంది. కళ్లు పొడిబారడం, తలనొప్పి తదితర సమస్యలు ఎదురవుతాయి. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అధ్యయనం ప్రకారం.. మిగతా వారితో పోలిస్తే స్మార్ట్ ఫోన్ వాడేవారికి కళ్ల సమస్యల ముప్పు 39.7 శాతం ఎక్కువ.

**2. టెక్స్ నెక్:** రీల్స్ చూస్తున్నపుడో లేక సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నపుడో చేతిలో ఫోన్ పట్టుకు ముందుకు వంగి కూర్చోవడం సాధారణమే. ఇలా కూర్చోవడాన్ని టెక్స్ట్ నెక్ గా వ్యవహరిస్తారు. ఇలా కూర్చున్నపుడు మెడ, భుజాలు స్టిఫ్ గా ఉంటుందని, ఇది దీర్ఘకాలిక కండరాల నొప్పులకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

**3. నిద్రలేమి:** రాత్రిపూట బెడ్ పైకి చేరగానే చేతిలో మొబైల్ తీసి చూడడం సాధారణంగా మారిపోయింది.

ఈ అలవాటు నిద్రలేమికి దారితీస్తుందని, స్లీప్ క్వాలిటీని కూడా దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫోన్ తెరపై నుంచి వెలువడే బ్లూలైట్ మన శరీరంలో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ హార్మోన్ కొరత వల్ల నిద్రకు దూరమవుతామని వివరించారు.

**4. గుండె జబ్బులు:** రోజులో ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ కు వెచ్చించే వారిలో హృద్రోగ సమస్యల బారిన పడే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు వెల్లడించారు. కెనెడియన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీ దీనికి సంబంధించిన ఓ పరిశోధనా పత్రాన్ని ప్రచురించింది. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. అతిగా మొబైల్ వాడుతుంటే, మరీ ముఖ్యంగా రాత్రిపూట నిద్రించే సమయంలో ఫోన్ వాడుతుంటే రిస్క్ ఎక్కువవుతుంది. పొగతాగేవారికి, మధుమేహ బాధితులకు ఈ ముప్పు మరింత ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**5. శారీరక ఒత్తిడి:** కాలక్షేపం కోసమైనా లేక ఆఫీసు పనిలో భాగంగానైనా ఫోన్ ఎక్కువ వాడడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరిగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. చాలామందిలో ఈ సమస్య కనిపిస్తోందని డాక్టర్ అగర్వాల్ చెప్పారు. శారీరక, మానసిక ఒత్తిడి, అశాంతి, ఆందోళన.. తదితర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.

**6. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం:** మొబైల్ ఫోన్ పై అతిగా ఆధారపడడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, తరచుగా వచ్చే నోటిఫికేషన్లను చెక్ చేసుకోవడం, ఫోన్ లోని వివిధ యాప్ లను చూస్తుండడం వల్ల ఏ విషయంపైనా ఏకాగ్రత కుదరదని నిపుణులు వివరించారు. ఉదాహరణకు స్మార్ట్ ఫోన్ వాడడం మొదలుపెట్టకముందు స్నేహితులు, బంధువులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు కనీసం ఓ పదిమందివన్నా నోటికి గుర్తుండేవని, ఇప్పుడు ఇంట్లో వాళ్ల నెంబర్లు కూడా ఎవరికీ గుర్తుండడంలేదని చెప్పారు.

**7. మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్:** ఫోన్ వాడుతున్న సమయంలో కూర్చునే, పడుకునే పొజిషన్ వల్ల శరీరంలో వివిధ భాగాలపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెడ, భుజాలు, వెన్ను నొప్పి తదితర ఇబ్బందులు సాధారణంగా మారతాయని వివరించారు.

**8. వ్యసనం:** వ్యసనం అంటే మద్యపానమో లేక ధూమపానమో గుర్తుకొస్తాయి కానీ మొబైల్ వాడకం కూడా ఇప్పుడు వ్యసనంగా మారిపోయిందని వైద్య నిపుణులు తెలిపారు. చేతిలో ఫోన్ లేకుండా ఉండలేక పోవడం, క్షణానికి ఓసారి ఫోన్ చెక్ చేసుకుంటుండడం మొబైల్ వ్యసనంగా మారిందనేందుకు సంకేతమని హెచ్చరించారు. దీనివల్ల మెదడు పనితీరుపై ప్రభావం పడుతుందని, చేతిలో ఫోన్ లేకుండా ఏ పని చేయాలన్నా తీవ్రంగా ఆందోళన చెందే పరిస్థితి ఎదురవుతుందని వివరించారు.

## 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర

### 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాద వుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందు కోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణిం చేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

వేములవాడ, యదార్ధవాది, ఫిబ్రవరి 11: వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి గడపకు రాజ్యాంగం అందించాలనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా వారి ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవడం కోసం మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ కమిటీ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి దేశ ప్రజలకు రక్షణ కవచంగా భారత రాజ్యాంగాన్ని అందించారనే విషయాన్ని ఈ సందర్భంగా వారు  గుర్తు చేస్తూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని, దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమైందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, విద్యార్థులు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అశోక్, అంజయ్య, శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, లక్కే సాగర్, జింక శ్రీనివాస్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, బండి రంజిత్, బండి శ్రీకాంత్, నేదూరి రాజు, అలువాల రాము, నేదూరి శ్రీకాంత్, షోయబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని డ్రైనేజీ క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



వేములవాడ,  యదార్ధవాది, ప్రతినిధి 11: వేములవాడ రాజన్న ఆలయ అధికారులతో కలిసి పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను మున్సిపల్ కమిషనర్ జీ.అన్వేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను పరిసర ప్రాంతాలను వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ డిఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణ, ఏఈఓ అశోక్ లతో కలిసి  మంగళవారం పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. వారి వెంట సానిటేషన్ పర్యవేక్షకులు వారి నరసయ్య ,ఎంక్వైరీ ఆఫీస్ పరివేక్షకులు శ్రీకాంతచారి, ఆలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఉన్నారు

# మద్యం తాగిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



నిజామాబాద్, యదార్ధవాది, ప్రతినిధి 11: ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఎస్సై జె. రామకృష్ణ పోలీస్ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా సితాయిపేట్ గ్రామానికి చెందిన పిట్ల సుధాకర్ మద్యం తాగి వాహనం నడపగా అతన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేయగా మోతాదు  మద్యం సేవించినట్లుగా తేలడంతో వాహనం నడిపించిన పిట్ల సుధాకర్ ను న్యాయస్థానం ముందు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించడంతో సుధాకర్ ను జైలుకు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ, హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని, సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు. మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు, హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్,



నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చక స్వాములు, వీరభద్ర శర్మ, రెంటాల సతీష్, భట్టారం వంశీ కృష్ణ, శ్రీధరా చార్యులు, సంకర్శణాచార్యులు శ్రీహరి ఆచార్యులు, సాగర శర్మ, మరింగంటి  శ్రీనివాసా చార్యులు వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# అర్చకుల పై దాడిని తీవ్రంగా ఖండించిన పాస్టర్స్



సూర్యాపేట, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రం నందు పాస్టర్  తాడంకి కిరణ్ బాబు ఇమ్మానియెల్ ప్రార్ధన మందిరంలో జరిగిన సమావేశంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై కొందరు మతం ముసుగులో దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మత గురువులు ఆధ్యాత్మిక బోధనలు అందించేవారని, దేశ క్షేమం, ప్రజల క్షేమం కోరుకొనే పూజరి అనీ, మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అనీ. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి దుర్మార్గతకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు. వీరు యువతను తప్పుడు మార్గంలో నడిపిస్తూ సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ దేశాన్ని బ్రష్టు పట్టిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు హిందూ,ముస్లిం,క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై,వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖ%శీ%డిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు. రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని, వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ. మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని, దాన్ని బ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో ఫాస్టర్స్ పెలోషిప్  సలహాదారులు బొక్క ఏలియా రాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ జాన్ ప్రకాష్, రెవ. పి. వి. బోయాజ్,రెవ. బానోత్ సుధాకర్, పాస్టర్ బొప్పాని అన్వేష్, పాస్టర్ పుల్లూరు మహేందర్, పాస్టర్ మల్లేపల్లి ప్రకాష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి టవర్ లో పైలట్ ప్రాజెక్టు డైరెక్టర్ లతో సమావేశం

## నిర్వహించిన కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11:  జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్ విద్యార్థులకు మార్కెటింగ్ స్కిల్స్ నేర్పించి వాటిపైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని క్రిషి కల్ప అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. మంగళవారం ఐటి టవర్ లో జిల్లాలోని పైలట్ ప్రాజెక్టు కింద తిసుకున్న ఫ్రసిద్ధ, ప్రహర్ష ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డెవలప్ చేయడానికి  ఒప్పందం కుదుర్చున్న క్రిషి కల్ప అధికారులతో ఎఫ్ పి ఓల సీఈఓ, డైరెక్టర్ లతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా క్రిషి కల్ప సీఈఓ సీఎం పాటిల్ ఎఫ్ పి ఓ లు బలోపేతం చేయడానికి  చేస్తున్న పనుల ప్రణాళికలా గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్  ద్వారా క్లుప్తంగా వివరించారు. ఎఫ్ పి ఓ ల సీఈఓ, డైరెక్టర్ లకు వారి అనుభవాలను కలెక్టర్ కి తెలిపారు. ఈ సమావేశ%శీ% లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేసి మిగతా ఎఫ్ పి లకు ఒక మార్గదర్శకంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని  పక్కా ప్రణాళికతో రైతులకి అవగాహనా నిర్వహించి వారిని పెద్ద ఎత్తున ప్రోత్సహం అందించాలని నిర్దేశించిన కాలం లోపు ఎఫ్ పి ఓ లకి మార్కెటింగ్ విషయాలు పూర్తిగా తెలిపి వారిని బలోపేతం చెయ్యాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్ విద్యార్థులకు మార్కెటింగ్ స్కిల్స్ నేర్పించి వాటిపైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని క్రిషి కల్ప అధికారులకు తెలిపారు. ఈ సమావేశం లో డి ఏ ఓ రాధిక, డి ఎచ్ ఓ సువర్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు అయోధ్య రెడ్డి, సెక్రటోరల్ అధికారి రామస్వామి తదితరులు పాలొగొన్నారు

# ఏటిసి సెంటర్ ను  మార్చి నాటికి పూర్తి చేయాలి

## లేబర్ ,ఎంప్లాయిమెంట్  ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్

పెద్దపల్లి, యదార్ధవాది ప్రతినిధి,  ఫిబ్రవరి 11: పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను మార్చి 1 నాటికి పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్  అన్నారు. మంగళవారం లేబర్ , ఎంప్లాయి మెంట్  ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ ,  జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష  తో కలిసి పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను  పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ ,ఎంప్లాయిమెంట్  ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,   6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ



అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను మార్చి 1 నాటికి పూర్తి చేయాలని, నిర్మాణ పనులు  పూర్తి చేసిన తర్వాత పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకొవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.  6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే  సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు.   భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని  ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి ఐటిఐ కేంద్రం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఐటిఐ సెంటర్ కు ఉన్న విద్యుత్ బకాయిలు 15 లక్షల 80 వేల రూపాయలను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఐటిఐ సెంటర్ ప్రహారి కూడా మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో  ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంట  ఐటిఐ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి  , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ ఉపాధ్యాయుల నామినేషన్లలో 1

కరీంనగర్, యదార్ధవాది ప్రతినిధి,  ఫిబ్రవరి 11:  మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు. నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ  ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఈ సందర్భంగా

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు.పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్?ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి సర్వర్ ప్రాబ్లమ్స్?తో ఎన్ఐసీ సతమతవుతున్నది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి.. ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా

సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్?లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి.. ధరణి సాఫ్ట్వేర్?లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది. ఆన్లైన్లో పహాణీ రికార్డుల నిర్వహణ వంటివన్నీ కొత్త చట్టం ప్రకారం చేయాల్సి ఉంది. అయితే ఇందుకు రూల్స్ ప్రధానం కానున్నాయి. 13బీ, 38ఈ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. దీనికి రూల్స్ కావాలి. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు సంబంధించి కూడా రూల్స్లోనే స్పష్టత దొరకనుంది. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డు, ట్రిబ్యునళ్లు, అప్పీళ్ల వ్యవస్థ, ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సాయం అందించడం వంటివి భూ భారతి చట్టం రూల్స్ లో ముఖ్యమైనవి ఉన్నాయి.



ములుగు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి [illegible] నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.



# మణిపూర్ లో ఏం జరుగుతోంది.!

ఇంఫాల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: కొంతకాలంగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో దారుణమైన అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి.. అక్కడ ఉన్న రెండు తెగలు ఒకరిపై ఒకరు దాడు లు చేసుకుంటున్నారు. పరస్పరం దాడి చేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ అల్లర్లు అంతకంతకు పెరగడంతో అంతర్జాతీయ సమస్యగా మారిపోయింది. ఈ అలర్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తీవ్రంగా ఇరకాటంలో పెట్టాయి. ఈ విషయంపై చర్చకు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టు పట్టింది. పార్లమెంట్, రాజ్యసభను స్తంభింపజేసింది. రోజుల తరబడి ఈ విషయంపై పార్లమెంటులో రచ్చ జరగడంతో భారతీయ జనతా పార్టీకి సమాధానం చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. అక్కడ అల్లర్లను తగ్గించడానికి భారతీయ జనతా పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరికి ఇంటర్నెట్ సేవలను కూడా స్తంభింపజేసింది. గత ఏడాది మణిపూర్ ప్రాంతంలో చోటు చేసుకున్న అల్లర్లలో దారుణం జరిగింది. ఓ వివాహితను వివస్త్రను చేసి ఊరేగించిన తీరు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ ఘటనను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించాయి. అయితే ఈ ప్రభావం 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించింది. బిజెపి తక్కువ సీట్లు గెలుచుకోవడానికి ఈ ఘటన కూడా ఒక కారణమైంది. అయితే మణిపూర్ మరకను తుడిచి వేయడానికి బిజెపి అధినాయకత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. అయితే మణిపూర్ ప్రాంతంలో ఇప్పటికీ అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో.. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఇదే అదునుగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సరికొత్త ఎత్తు వేసింది. మరి ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటిస్తామని వెల్లడించింది.అవిశ్వాసం ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన నేపథ్యంలో.. ఆదివారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఈ నిర్ణయం తీసుకున్నారు.. మణిపూర్ ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్టు ఆయన ప్రకటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. తన రాజీనామా లేఖను గవర్నర్ అజయ్ భల్లాకు పంపించారు. కాగా, ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఒక్కరోజులోనే బిజెపి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయడం విశేషం. ఇది నైతికంగా కాంగ్రెస్ పార్టీకి కాస్త ఉపశమనం కలిగించింది. అయితే బీరెన్ సింగ్ రాజీనామా చేసినంతమాత్రాన మణిపూర్ విషయాన్ని అంత సులువుగా వదిలిపెట్టబోమని.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీపై ఉందని.. అప్పటిదాకా ప్రభుత్వాన్ని తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.." సోమవారం మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించిన తర్వాత.. మణిపూర్ ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఇది నైతికంగా మేము సాధించిన విజయం. కాకపోతే ఇందులో రాజకీయాలు చూసుకోవడం లేదు. మణిపూర్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని మేము కోరుకుంటున్నాం. బిజెపి అధినాయకత్వం ఆదేశాగా అడుగులు వేయకపోతే ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతను మేము నిర్వర్తిస్తాం. కచ్చితంగా ఉద్యమాలు చేస్తామని" కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి

## సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూహా ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు.హా అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.హాఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.హా డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలోహా వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పీఓలు మొత్తం 42 మంది, ఏపీఓలు 42, ఓపీఓలు 97, మైక్రో అబ్జర్వర్స్ 17 కేటాయించగా, కామన్ పోలింగ్ కేంద్రాలు 07, జనరల్ పోలింగ్ కేంద్రాలు 27 ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీడబ్ల్యూఓ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, పీఓ, ఏపీఓలు, ఓపీఓలు పాల్గొన్నారు.

# పట్టణ వ్యాపారవేత్త రమేష్ మృతి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: వ్యాపారి రమేష్ మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సాయి దీప్ రమేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం రమేష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రమేష్ అంచలంచెలుగా ఎదుగుతూ మానవత్వానికి మారుపేరు గా నిలిచారన్నారు, తన చిరునవ్వుతో ఎంతోమందిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆదర్శంగా నిలిచారని చెప్పారు. వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి భగవంతుని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్. మామిళ్ళ ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్కే, శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, నాయకులు లింగ రెడ్డి, శంకర్, దత్తు తదితరులు ఉన్నారు.

# మహిళ డిగ్రీ కాలేజ్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సిద్దిపేట ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి కళాశాలలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న తరగతి గదులు, లైబ్రరీని వసతులను పరిశీలించారు. ఎమ్మెస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం విద్యార్థులతో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుపై కొన్ని ప్రశ్నలు వేసి వారి సబ్జెక్ట్ నాలెడ్జిని పరిశీలించారు. విద్యార్థుల కెరీర్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అధ్యాపకుల మార్గదర్శకత్వంలో కంప్యూటర్లో అన్ని విభాగాలను శ్రద్ధ చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ కళాశాల ఆవరణను చూపించి 325 మంది విద్యార్థినిలు ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని వారికి క్లాస్ రూమ్ లు సరిపోడం లేదని తెలిపారు. అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం ఒక హాస్టల్ కావాలని, ఒక సెమినార్ హాల్ కావాలని, కాలేజ్ చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మహిళ డిగ్రీ కళాశాల పరిసరాల్లోని కాలనీలోని గృహాలకు త్రాగునీరు అందించేందుకు అవసరమైన ట్యాంక్ నిర్మాణానికి కళాశాల ఆవరణ మరియు పక్కనే ఉన్న మియావకి ప్లాంటేషన్ లో స్థలాన్ని పరిశీలించాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ కు సూచించారు.

# గంజాయి కేసులో ఏడవ నిందితుడు అరెస్టు

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 11: గంజాయి కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన విషయము విధితమే ఏడవ నిందితున్ని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రవి జాదవ్ అలియాస్ సందీప్ జాదవ్, తండ్రి మధుకర్ జాదవ్ నివాసం ఏసాపూర్ మధిర గ్రామం అంతాపూర్ మండలం కేరమేరి, జిల్లా ఆసిఫాబాద్. మంగళవారం మధ్యాహ్నం సమయమున పై నిందితుడు గంజాయి అమ్మడనికి వచినట్లు తెలుసుకున్న రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిబ్బందితో కలిసి వెళ్లి పై గంజాయి కేసులో ఏడవ నిందితున్ని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న 359 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. గ్రామాలలో హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళు తున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పిచ్చెకించిన ఎన్టీఆర్

## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్‌కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

## సూర్యతో నటించడం గర్వంగా ఉంది : పూజా హెగ్డె



హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.




## ఆ హీరో కోసం భారీ సినిమాను రిజెక్ట్ చేసిన అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.

## హీరో కోసం కోట్ల ఆస్తిని రాసిచ్చింది..



హీరో అభిమాని ఏకంగా కొన్ని కోట్ల విలువైన తన ఆస్తిని స్టార్ హీరో పేరు మీద రాసిచ్చి చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. సదురు హీరో చలించిపోయాడు. ఇంతకు ఏం జరిగిందంటే.. ముంబైకు చెందిన నిషా పాటిల్ కు నటుడు సంజయ్ దత్ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తూ పెరిగింది. నామ్ నుంచి ఖల్ నాయక్ దాకా, సంజు నుంచి కెజిఎఫ్ 2 దాకా ప్రతి చిత్రాన్ని కొన్ని వందల సార్లు చూసింది. లెక్కలేనంత డబ్బు టికెట్లకే పెట్టింది. అయితే ఇటీవల నిషా పాటిల్ కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు. కన్నుమూసే నాటికి సుమారు 72 కోట్ల రూపాయల ఆస్తి నిషా పేరిట ఉంది. కాగా, అదంతా సంజయ్ దత్‌కు రాసేసి వెళ్లిపోవడం కుటుంబ సభ్యులను షాక్ కు గురి చేసింది. తన చివరి రోజులను ముందే గుర్తించిన నిషా పాటిల్ ఆస్తి డాక్యుమెంట్లను 2018లోనే లీగల్ గా రాయించి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బుని సంజయ్ దత్ కి అందజేయాలని లెటర్లు రాసి పక్కాగా బదలాయింపు చేసింది. ఇదంతా ఇంటికి దస్తావేజులు వచ్చాక కానీ.. సంజు బాబాకు మేటర్ అర్థం కాలేదు. అసలు పరిచయమే లేని ఒక అపరిచితురాలు ఆస్తి రాసివ్వడం చూసి నివ్వెరపోయాడు. విషాదం ఏంటంటే నిషా పాటిల్ ఇప్పటిదాకా సంజయ్ దత్ ని ప్రత్యక్షంగా కలవలేదు. కానీ.. తన హీరో మీద ప్రేమతో కోట్ల రూపాయలు కానుకగా ఇచ్చింది. సంజయ్ దత్ వాటిని స్వీకరించలేదు. త్వరలోనే వాళ్ళ ఫ్యామిలీకే అవి తిరిగి చెందేలా తన లీగల్ టీమ్ ని పురమాయించారు. ఇంత వీరాభిమానిని కలుసుకోలేకపోవడం కలవపరిచిందని, కనీసం కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని సంజయ్ దత్ పేర్కొన్నారు.

## విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్



అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.